www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 16 నవంబర్ 2024

5

చిత్తూరు



విద్యుత్ ఛార్జీలు తగ్గించాల్సిందే

- నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్నాయ్..
- ప్రజల ఇబ్బందులు పాలకులు పట్టించుకోరా

ప్రజా పోరులో సీపీఎం నాయకులు



వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజాశక్తి-వి కోట: పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన వీకోటలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సిపిఎం జిల్లా నాయకురాలు భువనేశ్వరి ఆధ్వర్యంలో సిపిఎం కార్యకర్తలు మండల పరిధిలో శుక్రవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పాలకులు, అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీ వెంటనే తగ్గించాలని, ఉచిత ఇసుకను అర్హులైన వారికి అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించి, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగులకు ఎన్నికల హామీలో ఇచ్చిన మేరకు నిరుద్యోగ భృతి వెంటనే అందించాలన్నారు. మహిళలు, మైనార్టీలు, దళితులపై జరుగుతున్న దాడులు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలన్నారు. మండల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు క్షేత్రస్థాయిలో తాము గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బాలు, గోపాలప్ప, నారాయణప్ప, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్మికుల సమస్యలపై 18న ధర్నా

డిఎంహెచ్‌వోకి సిఐటియు వినతి



డిఎంహెచ్‌వోకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా వ్యాప్తంగా ఆశా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై 18న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ప్రభావతి దేవిని కలసి సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ వివిధ సమస్యలతో ఆశ వర్కర్స్ తీవ్ర ఆందోళన గురవుతున్నారని కలెక్టరేట్ల వద్ద 18న ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో హాస్టల్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 60 నుంచి 62 సంవత్సరాల వయసు పెంపుదల జీవో రాకపోవడంతో ఆశ వర్కర్లు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. అనేకమంది ఆశా వర్కర్లు కాలంలో మరణించారు. వీరికి బీమా సౌకర్యం అందలేదన్నారు. ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పని చేయని సెల్ ఫోన్స్‌తో మెజార్టీ ఆశాలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు.

ఏఎస్పీగా రాజశేఖర్ రాజు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అదనపు ఎస్పీగా రాజశేఖర్ రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన సాధారణ ఏఎస్పీల బదిలీల్లో ఆయన అన్నమయ్య జిల్లా నుంచి చిత్తూరు జిల్లాకి బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పి మణికంత చందోలును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఏఎస్పీ



గ్రానైట్ ఫ్యాక్టరీల ఎదుట గుట్టలుగా పడిఉన్న సర్వేరాళ్ళు



లోపభూయిష్టంగా రక్ష

- సర్వే రాళ్ళ మార్పునకు అదనపు ఖర్చు
- ప్రజాధనం వృథా

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చారణ కూటికి.. భారణ మసాల ఖర్చు అన్నట్లుగా ఉంది సమగ్ర భూ సర్వే.. గత ప్రభుత్వం సమగ్ర భూ సర్వే పేరుతో వందేళ్ళనాటి భూములకు హక్కులు నిర్ణయించేలా వైఎస్ఆర్ భూరక్ష పథకాన్ని తీసుకొచ్చింది. కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించి డ్రోన్ కెమెరాలు, రెవిన్యూ అధికారులు సర్వేలు చేసి ప్రభుత్వ భూములు, ప్రయివేటు భూములను గుర్తించి హద్దులు నిర్ణయిస్తూ సర్వే రాళ్ళుపాతారు. రైతులపై పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే భరించేలా ప్రజాధాన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి సర్వే కోసం డ్రోన్ కెమరాలు, సాంకేతిక నిపుణులు, రెవిన్యూ సిబ్బందిని రంగంలోకి దింపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి రాళ్ళు అవసరమని అంచానా వేస్తే అప్పట్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 50 నుంచి 70 వేల సర్వే రాళ్ళు అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఇందు కోసం మైన్స్‌శాఖ ద్వారా గ్రానైట్ ఫ్యాక్టరీల ఒక్కొరాయికి మొదట్లో రూ.500 చెల్లిస్తే క్రమంగా రూ.400, 350కి ఒప్పదం కుదుర్చుకున్నారు. ఇలా రాళ్ళు సరఫరా చేస్తే గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీలకు రాళ్ళసరఫరా సంఖ్యను బట్టి 70శాతం అడ్వాన్సులు చెల్లించారు. ప్రభుత్వం మారి భూ సర్వే మూలన పడ్డాక నేడు జిల్లాలోని అనేక గ్రానైట్ ఫ్యాక్టరీల ఎదుట గుట్టలు, గుట్టలుగా గత ప్రభుత్వం లోగో, జగన్ బొమ్మలతో దర్శనం ఇస్తున్నాయి.

లోపభూయిష్టం

వంద సంవత్సరాల భూములను రీ సర్వే పేరుతో సమగ్ర భూ సర్వేపై రైతులు హద్దులు సరిగా లేవని, రెవిన్యూ రికార్డులో తికమకలపై ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది. సర్వే తరువాత పంపిణీ చేసిన పాసుపుస్తకాల్లో తప్పులున్నాయంటూ రైతులు ఆందోళనకు దిగిన పరిస్థితి. భూ సర్వేలో అగ్రవర్ణాలు ఆక్రమించుకున్న ప్రభుత్వ, ప్రైవేటు భూములు చూపడం లేదంటూ రైతు నేతలు, వామపక్ష నేతలు ప్రభుత్వాన్ని నిలదీసిన విషయం విధితమతే. మొత్తంగా గత ప్రభుత్వం సమగ్ర భూరక్ష పథకం గ్రామాల్లో కొత్త సమస్యలు లేవనెత్తుందనే విమర్శలొచ్చాయి.

రాళ్ళమార్పునకు అదనపు ఖర్చు

గత ప్రభుత్వం రీసర్వేను రద్దు చేసి కొత్త సర్వేకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న వేల నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ జగనన్న భూరక్ష 2020 చిహ్నాన్ని తొలగించేందుకు నాడు పాతిన సర్వే రాళ్ళను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాళ్ళపై ఉన్న చిహ్నాని తొలగించేందు ఒక్కొ రాయికి రూ.15 నిర్ణయిస్తూ టెండర్ల పిలిచారు. రాజకీయ ప్రచారం కోసం ప్రజా ధనాన్ని వృథా చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఏ ప్రభుత్వామైనా రైతులకు మేలు చేసేలా ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి రైతుల మధ్య ఉన్న తగాదాలను తీర్చేలా సర్వే చేయాలని కోరుతున్నారు.

ప్రజాధనం వృథా చేయడం సరికాదు



సర్వేల పేరుతో ప్రజాధనం వృథా చేయడం సరికాదు, ఆదునీక సాంకేతిక పద్ధతులతో రైతుల మధ్య ఉన్న తగాదాలను తీర్చేలా సర్వే నిర్వహించాలి. ప్రభుత్వ స్థలాలు, అటవీభూములు, అన్యాక్రాతమైన భూములను గుర్తించాలి. ముఖ్యంగా అనగారిన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీల భూముల అన్యాక్రాతం అయిన పరిస్థితి. ఇలాంటి భూములను రెవిన్యూ అధికారులు గుర్తించాలి. తూతూ మంత్రంగా సర్వేలు చేసి పూర్తి అయింది అంటే సరిపోదు. అన్యాక్రాంత భూములను గుర్తించి సాగు భూమి లేదని పేదలకు ప్రభుత్వం ఇవ్వాలి. ఇండ్లు లేని పేదలకు ఇంటిస్థలాలు మంజురు చేయాలి.

- సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్‌కే రబ్బాని ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ, అభ్యర్థులకు ఏపీ స్టడీ సర్కిల్ బీసీ భవన్ గొల్లపూడి విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అందులో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోపు జిల్లా బీసీ సంక్షేమ, సాధికారిత అధికారి చిత్తూరు వారి కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. 27న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైన వారిని మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. బీసీలకు 66శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వారి బయోడేటా, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కు లిస్టులతో పాటు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ బుక్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలన్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ దరఖాస్తు అందజేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్‌కే రబ్బాని తెలిపారు. మరిన్ని వివరాలకు 9177429494, 8520004646ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

19న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-విజయపురం(నగరి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కన్వే జీనియస్, అల్‌సెట్ బిజినెస్ సొల్యూషన్, హెచ్‌డీబీ ఫైనాన్సియల్ సర్వీస్, ఐఐఎఫ్ఎల్ సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 18ఏళ్ల నుంచి 30ఏళ్ల లోపు వయస్సు ఉండి ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్ చదివిన అభ్యర్థులు పాల్గొనాలని సూచించారు. మరన్ని పూర్తి వివరాలకు రసూల్ 6300954441, లోకేష్ 9963561755, లాల్ భాషా 9573104593లను సంప్రదించాలన్నారు.

స్థల పరిశీలన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జీడీ నెల్లూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సభ నిర్వహణకు శుక్రవారం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. 49 కొత్తపల్లి మిట్టలో ఈ నెల 19న బహింగ సభ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి రానున్నట్లు తెలిపారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న నారాయణస్వామి

మాజీ సర్పంచ్ కుటుంబంపై కిడ్నాప్‌నకు యత్నం

- రివాల్వర్ చూపి బెదిరించిన కిడ్నాపర్లు
- పోలీసుల జోక్యంతో పరార్



కిడ్నాపర్ల చెరనుంచి బయటపడ్డ గోవిందప్ప

ప్రజాశక్తి-రామకుప్పం: అర్ధరాత్రి నిద్రిస్తున్న ఓ కుటుంబాన్ని రివాల్వర్‌తో బెదిరించి కిడ్నాప్‌నకు ప్రయత్నించిన ఘటన రామకుప్పం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల జోక్యంతో కిడ్నాపర్లు బాధితుల్ని వదిలి పారిపోయారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా.. మండలంలోని బల్ల పంచాయితీ, పెద్ద కురుబలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కుటుంబం కిడ్నాప్ సంఘటన కలకలం రేపింది. పెద్ద కురబలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాధవి, ఆమె భర్త గోవిందప్ప కుటుంబ సభ్యులను గురువారం రాత్రి సుమారు 11గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు పదిమంది మూడు వాహనాల్లో వచ్చి కిడ్నాప్‌నకు ప్రయత్నించారు. గోవిందప్ప ఇంటి తలుపులు తీయగానే అతని మీద రివాల్వర్ గన్ను చూపి ఇన్కమ్ టాక్స్ అధికారులమంటూ బెదిరించారు. ఈ కిడ్నాప్‌లో గోవిందప్ప, అతని తండ్రి సిద్ధప్ప, తల్లి గంగమ్మ, పెద్దమ్మ సుబ్బమ్మ, భార్య మాధవి, కుమారుడు పునీత్ కుమార్, తమ్ముడి కుమారుడు సోమశేఖర్‌లను గోల చేస్తే చంపేస్తామంటూ మూడు వాహనాల్లో ఎక్కించుకొని రామకుప్పం వైపు తీసుకొచ్చారు. బందార్లపల్లి క్రాస్ వద్ద స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా కిడ్నాపర్లు అప్రమత్తమై గోవిందప్ప కుటుంబీకులను అక్కడే వదిలేసి కార్లలో పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇష్టానుసారం బ్యానర్లు కడితే ఊరుకోం

సినిమా థియేటర్ల యజమానులకు కమిషనర్ హెచ్చరిక




థియేటర్ యజమానులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలో ఇష్టారాజ్యంగా సినిమా పోస్టర్లు, బ్యానర్లు పెట్టవద్దని నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో సినిమా థియేటర్ల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇష్టారీతిన సినిమా పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు, స్వచ్ఛత ప్రక్రియకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో నగరంలో సినిమా, పోస్టర్లు బ్యానర్లను ఎక్కడబడితే అక్కడ అతికించరాదని, ప్రధానంగా ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయరాదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు.

అడవిపల్లికి నీటి కేటాయింపు

- హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు
- ఎన్‌టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు నగరానికి 0.785 టీఎంసీల నీటిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిన శుభ సందర్భంగా.. టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం చిత్తూరులో ఎన్‌టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్య నాయకులు మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే సత్యప్రభ హయాంలో అడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరుకు తాగునీరు ఇవ్వడానికి పునాది వేశారని గుర్తు చేశారు. 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయినట్లు వారు తెలిపారు. కాగా అసెంబ్లీలో ఎమ్మెల్యే గళం వినిపించడంతో ప్రభుత్వం చిత్తూరుకు జీవోను విడుదల చేయడం శుభపరిణామం అని వారు అన్నారు. హామీలు అమలు చేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతఘ్నుతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రజసింహులు, మేయర్ అముద, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, మాజీ మేయర్ కఠారి హేమలత, టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాస్, జనసేన పార్టీ దయారాం తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థికి ప్రశంసా పత్రం అందిస్తున్న ఎంఈవో

ప్రజాశక్తి-కార్వేటినగరం: జిల్లా వాలీబాల్ పోటీలకు డైట్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి బ్లెసింగ్ ఎంపికైనట్లు ఎంఈవో విజయకుమార్ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, ఎంఈవో విద్యార్థి బ్లెస్సింగ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆశక్తి పెంచుకుని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ జాతీయ స్థాయి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో విజయ కేతనం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థి బ్లెసింగ్‌కు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో 2 మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, మునిలక్ష్మి పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యం పెంపునకు శ్రద్ధ చూపాలి

విద్యాశాఖ అధికారులకు జెసీ సూచన



సమావేశంలో మాట్లాడుతున్న జెసీ విద్యాధరి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్/చిత్తూరు టౌన్: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జెసీ విద్యాధరి పేర్కొన్నారు. శుక్రవారం జెడ్‌పి సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంఈవోలు, సిఆర్ ఎంటిఎస్‌లు, ఎంఎల్ ఆర్‌పిఎస్‌లతో టీచింగ్ అట్ రైట్ లెవెల్ కార్యక్రమంపై శిక్షణా నిర్వహించగా జెసీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ చాలా కీలకమని, ప్రాథమిక విద్య పటిష్టంగా ఉన్నట్లయితే వారు పై తరగతుల్లో రాణించగలరని తెలిపారు. ప్రతి తరగతిలో బాగా చదివే విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా ఉంటారని, ఉపాద్యాయులు బాగా చదివే వీరితో పాటు వెనుకబడిన విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాల పెంపు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ప్రాథమిక విద్యను అందించాలన్నారు. 3, 4, 5వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా బృందాలుగా విభజించి వారికి అర్థమయ్యే విధంగా ఓపికతో విద్యను భోదించాలని పేర్కొన్నారు. టీచింగ్ అట్ రైట్ లెవల్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఈ శిక్షణలో భాగంగా ప్రథమ్ రాష్ట్ర నిర్వాహక సభ్యులు వినోద్ దీపక్, టీచింగ్ అట్ ది రైట్ లెవల్‌కు సంబంధించిన పూర్తి శిక్షణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమము లో చిత్తూరు జిల్లా సమగ్ర అకాడమిక్ మానిటర్ అధికారి ఇంద్రాణి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్ కోసం అష్టకష్టాలు

నగరి గ్యాస్ ఏజన్సీ వద్ద వినియోగదారులు పడుతున్న కష్టాలు ఇవీ...

- డోర్ డెలివరీ చేయని గ్యాస్ ఏజెన్సీ
- తలపై మోసుకొని వెళుతున్న వినియోగదారులు
- ఏజెన్సీపై మండిపడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-విజయపురం(నగరి): నగరి పట్టణంలో వంటగ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు కష్టాలు పడుతున్నారు. అసలు సిలిండర్ ఎప్పుడు వస్తుంది.. ధర ఎంత చెల్లించాలి అనే విషయమై గ్యాస్ ఏజెన్సీ నిర్వహణదారుల తీరుపట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ నిర్వాహుకులు తమ ఇష్టా రాజ్యంగా ఏజెన్సీని నిర్వహిస్తుండడంతో కష్టాలు అన్నీ ఇన్నీ కావంటూ వినియోగదారులు మండిపడుతున్నారు. ఇదేంటి బాబోయ్ గ్యాస్ సిలీండర్ కావాలంటే ఇన్ని ఇబ్బందులు పడాలా.. ఎవ్వరిని అడగాలి, ఎవ్వరితో చెప్పుకోవాలి అంటూ వినియోగదారులు వాపోతున్నారు. నగరి పట్టణంలో మూడు గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీరి నిర్వహం చాలా అంధ్వానంగా ఉందని స్థానికులంటున్నారు. వారు ఎలా చేసినా, ఏమి చెప్పినా చెల్లుబాటు అవుతోందట. దీంతో గ్యాస్ ఏజెన్సీ వాళ్లు డోర్ డెలవరీ చేయకపోవడంతో గ్యాస్ బండను వినియోగదారులు తలపై మోసుకొని వెళ్లవల్సిన పరిస్థితి నెలకొంది.

వారం వేచి ఉండాల్సిందే..

నగరి పట్టణంలో సుమారు 23 వార్డులు 30వేల కుటుంబాలు ఉన్నాయి. ఇంట్లో సిలిండర్ అయిపోగానే ద్విచక్ర వాహనంలోనో, ఏ షేర్ ఆటోలోనో ఖాళీ సిలిండర్‌ను పెట్టుకుని క్యూలో నిలబడి ఉండవల్సిన దుస్థితి ఏర్పడిందని లబోదిబోమంటున్నారు. ఆన్లైనలో దరఖాస్తు చేసుకున్నప్పటికి కనీసం వారం రోజుల పాటు వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కష్టాలు వర్ణనాతీతం..

పట్టణంలో వంట గ్యాస్ సిలిండర్‌లకు వినియోగదారులు అష్ట కష్టాలు పడుతున్నారు. నామ్‌కే వాస్తే అన్నట్లు ఈ వాణిజ్య కనెక్షన్లు పొందిన వారు బ్లాక్‌లో పొందిన సిలిండర్లతోనే ఏజెన్సీ నిర్వాహకులతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకుని అనధికారికంగా సిలిండర్లను విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో సాధారణ వినియోగదారుడు సకాలంలో సిలిండర్ అందక ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు.

డోర్ డెవలరీ చేయడం లేదు..

వినియోగదారులు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకొన్న తరువాత గ్యాస్ ఎజెన్సీ వారు ఇంటింటికి డోర్ డెవలరీ చేయాలి. అయితే ఏజెన్సీలు డోర్ డెలవరీ చేయకపోవడంలో వినియోదారులు, తల, ద్విచక్రవాహనం, భుజంపై మోసుకొని వెళ్లుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ వాళ్లు నగరి పట్టణంలో కేవలం మూడు సెంటర్‌లో మాత్రమే గ్యాస్ విక్రయిస్తారు. దీంతో మహిళలు ఎండలో క్యూలో నిలబడుతున్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం గ్యాస్ ధర రూ.850 విక్రయించాలి. అయితే ఏజెన్సీ వారు రూ.900 తీసుకొంటున్నారని లబ్ధిదారలు ఆరోపిస్తున్నారు. ఒక సిలిండర్‌పై రూ.50 అధనంగా తీసుకొని వినియోగదారులను దోచుకొంటున్నారని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.

వి కోట నుంచి తిరువణ్ణామలైకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి-వి కోట: మండల కేంద్రమైన వి కోట నుంచి తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం తిరువన్నామలైకు కుప్పం ఆర్టీసీ నూతన సర్వీసు శుక్రవారం మొదలైంది. స్థానిక వీరాంజనేయ స్వామి, దుర్గామాత ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ రామచంద్రనాయుడు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ప్రాంతీయ డిప్యూటీ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ఆదేశాల మేరకు, డిపో మేనేజర్ గోపినాథ్ సహకారంతో తిరువన్నామలైకు, అదేవిధంగా మరికొన్ని దేవాలయాలకు ఒక్కరోజు ప్రత్యేక ప్యాకేజీతో నూతన సర్వీసులను అందిస్తున్నారని తెలిపారు.

వివిధ ఆలయాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-పలమనేరు: కార్తీక మాసం సందర్భంగా నాలుగో సోమవారం శివాలయాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు పలమనేరు డిపో మేనేజరు స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18, 25 తేదీల్లో ఉదయం 6 గంటలకు పలమనేరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎక్స్ప్రెస్ బస్సు బయలుదేరి మొగిలి మొగిలేశ్వర స్వామి ఆలయం, ములభాగల్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, కురుడుమలై శ్రీ గణేష్ ఆలయం, బంగారు తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోటిలింగాలు దర్శించుకొని అదే రోజు సాయంత్రం పలమనేరుకు చేరుకుంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దలకు టికెట్ ధర రూ.405, పిల్లలకు రూ.220గా నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. రిజర్వేషన్ కౌంటర్ గానీ, ఆన్లైన్‌లో గానీ టికెట్ పొందొచ్చునన్నారు.

టిడిపి మాజీ ఎంపీటీసీకి నివాళి



నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పెద్దకాల్వ పంచాయతీ మాజీ ఎంపీటీసీ, టిడిపి సీనియర్ దళిత నేత సంపత్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నేతలు సంపత్ మృతదేహానికి టిడిపి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సంపత్ మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. నాయకులు చిట్టిబాబు నాయుడు, కృష్ణమ నాయుడు, శ్రీధర్ యాదవ్, స్వామి దాస్, దేవ సుందరం, వెంకటేష్, జ్యోతి యాదవ్, జీవరత్నం, బాబు నాయుడు, జ్యోతి రెడ్డి, దీపక్ నాయుడు, పలువురు పాల్గొన్నారు.

నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: పూతలపట్టు మండల కేంద్రంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శ్రీనివాస ఎడ్యుకేషనల్ అకాడమీ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూతలపట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 3.30గంటలకు వరకు డాక్టర్లు వైద్య సేవలందిస్తారని ఆ ప్రకటనలో వివరించారు. కీళ్ల నొప్పులు, మలబద్ధకం, మధుమేహం, గుండె, కాలేయము, మొలలు, మొదలైన వ్యాధులకు వెంకటేశ్వర ఆయుర్వేద మెడికల్ కాలేజీ, హాస్పిటల్స్ వైద్య బృందం చికిత్స చేస్తారని తెలిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'గోకులం' నిర్మాణ పనులు పరిశీలన



ప్రజాశక్తి-శాంతిపురం: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న వివిధ పనులను శుక్రవారం ఎంపీడీవో ఎపిఆర్ కుమార్ పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. సోగడబళ్ళ గ్రామంలోని రైతు నౌకత్ ఆలీ, శెట్టేపల్లి గ్రామంలోని రైతు గురువారెడ్డి పొలంలో నిర్మించిన గోకులం షెడ్లను పరిశీలించారు. గోకులం షెడ్ల నిర్మాణం వలన పశువులు ఆరోగ్యకర వాతావరణంలో ఉండి పాలు దిగుబడి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా పండ్ల మొక్కలు, పూల తోటలు, గోకులం షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

ఓటరు సవరణపై అవగాహన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ఓటరు సవరణలో తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ అవగాహన కల్పించారు. తప్పని సరిగా కుటుంబ సభ్యుల సమ్మతితోనే వారింట్లో ఓటరు పేరును జాబితాలోని తొలగించాలని సూచించారు. ఏ ఇంట్లో నైన ఓటు హక్కు కలిగిన వ్యక్తి మరణిస్తే ఆ ఇంట్లో వారి దగ్గర చనిపోయిన సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకున్నప్పుడే వారిని జాబితాలో తొలగింపు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ లిస్టులో పేర్లు, పుట్టిన తేదీ, తండ్రి లేదా భర్త పేర్లు డోర్ నెంబరు గ్రామం పేరు మార్పులు చేర్పులు చేసుకోవడానికి బిఎల్ దగ్గర క్లైములు సమర్పించవచ్చు అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, డీటీ మోహన్ రాజ తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ







ఇవి రోడ్లా.. చెరువులా..?

- గుంతలమయమైన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- అధికారుల తీరు వీటికి నిలువుటద్దం

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు మండలంలోవున్నా యన్‌హెచ్, పిఆర్ రోడ్లు అన్ని చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లు ఉన్న పరిస్థితులు చూస్తే అధికారుల తీరు వీటికి నిలుపుట అద్దంలాగా కనిపిస్తుంది అని పలువురు విమర్శిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తారు రోడ్లన్నీ గుంతలు మయమైయ్యాయి. గుంతలు ఎక్కువగా ఉండడంతో పట్టణంలో అక్కడక్కడ స్థానికులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా గుంతలకు మన్ను వేయడం కూడా జరిగింది. పుంగనూరు ఎన్ఎస్పేట మీదుగా రామసముద్రం వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు మయం కావడంతో అటువైపుగా జూనియర్ కళాశాల ఉండడంతో విద్యార్థులు కూడారోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని ఆందోళన చేపట్టారు. అయినా అధికారులు మాత్రం స్పందన లేకపోవడం, పట్టణంలో ప్రజలు బహటంగా విమర్శిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పెద్ద పెద్ద గుంతలుగా ఉండడంతో రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పట్టణానికి సమీపంలో పత్తేమ్మగారిపల్లి వద్ద వాహన చోదకులు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. గుంతలపడ్డ రోడ్లు నిత్యం అక్కడక్కడ ద్విచక్ర వాహన చోదకులు పడిపోవడం కూడా జరుగుతున్నది. మరికొన్ని గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధ్వానంగా తయారు కావడం ప్రజల బాధలు వర్ణనాతీతం. పట్టణంలో ప్రధానంగా ఆర్అండ్‌బి రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దర్గా వద్ద రోడ్డు గుంతలు పడ్డాయి. పట్టణం నుంచి కర్ణాటక రాష్ట్రం ముల్బాగల్ వెళ్లే రోడ్డు పుంగమ్మ చెరువు ట్యాంక్ బండ్ పైన వెళ్లాలన్న వాహనాలకు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించారు. కొంతవరకు పనులు పూర్తి కావడం జరిగింది. ప్రభుత్వం మారిన తరువాత డబుల్ రోడ్డు పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ప్రపంచ సాహితీ సదస్సుకు ఆహ్వానం



పళని



ఉదయ కుమారి

ప్రజాశక్తి-గుడిపల్లి: ప్రపంచ సాహితీ సదస్సుకు ఆహ్వానం అందుకున్న ద్రావిడ విశ్వవిద్యాలయ ఆధ్యాపకులను ఉపాధ్యక్షులు ఆచార్య దొరస్వామి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర కళా వేదిక ఖతార్ విభాగం, వంగూరి ఫౌం డేషన్ ఆఫ్ అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో ఖతార్ దేశపు రాజధాని దోహాలో ఈనెల 22, 23వ తేదీల లో ప్రపంచ సాహితీ సదస్సు జరుగనున్నట్లు తెలి పారు. ఈ సదస్సుకు ద్రావిడ విశ్వవిద్యాలయ తెలు గు శాఖ అధ్యక్షుడిగా పనిచేస్తున్న డాక్టర్ వేలం పళని, ప్రచురణల విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ డి ఉదయ కుమారిలను ఆహ్వానిస్తూ ఆంధ్ర కళావేదిక ఖతార్ విభాగం అధ్యక్షులు వెంకప్ప భాగవతుల ఆహ్వానం పంపినట్లు తెలిపారు. ఎంఐఈ ఎస్‌పిపి విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరగనున్న ఈ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సాహితీ, కళా రంగాల ప్రముఖులు, ఇతర విశిష్ట అతిథులు పాల్గొననున్నట్లు తెలిపారు. అలాంటి సదస్సులో పాల్గొననున్న ద్రావిడ విశ్వవిద్యాలయ అధ్యాపకులు యోగి అచల యోగం పైన, ద్రావిడ భాషల్లోని నూతన పద పరికల్పనల మీద ప్రసంగిస్తారని తెలిపారు.

పంచాయతీల సమగ్రాభివృద్ధి సర్పంచ్‌లదే బాధ్యత

జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-వి కోట: గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి బాధ్యత సర్పంచ్‌ల పైనే ఉందని జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీల అభివృద్ధిపై 2025-2026 సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులను ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ఇంతవరకు పెండింగ్లో ఉన్న అన్ని పనులపై సమీక్ష నిర్వహించి అధికారుల సహకారంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీలలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై జరగబోయే అభివృద్ధి పనులపై సర్పంచులు, కార్యదర్శులకు కల్పిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరన్న, ఈవోపిఆర్‌డి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొనారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీపీ లతాబాలాజీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పనిచేయాలని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. శుక్రవారం కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ, ఎంపీడీవో టి.చంద్రమౌళి ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధిలో కార్వేటినగరం మండలం జిల్లాలో మొదటి స్థానంలో ఉండేలాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే సర్పంచులు లక్ష్యం సాధించినట్లు అవుతుందన్నారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధికి 25 -26కు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఏ పని అవసరమో దానిని సర్పంచ్ల ఆధ్వర్యంలో మండల శాఖ అధికారులకు తెలియజేసి ఆ పని చేపట్టాలన్నారు. ప్రజలందరికి అవసరమైన పనులు చేపట్టితే గ్రామాలు అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు శ్రీరంగం గోపి, జయప్రకాశ్, మండల శాఖ అధికారులు గిరీష్, హేమకుమారి, జాహ్నవి, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వెలుగు వివో లీడర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎంపీపీ లతాబాలాజీ

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం

ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో స్థానిక డిఎం గోపీనాథ్ ప్రజా రవాణా సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కడా పీడీ వికాస్ మరమత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో భాగంగా పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సమయపాలన పాటిస్తూ బస్సులను నడపాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. అలాగే స్థానిక ప్రజలు సైతం ఆర్టీసీ సంస్థకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలను అందజేశారు. అనంతరం సభ అధ్యక్షులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాలతో కుప్పం డిపోను రాష్ట్రంలోనే ఆదర్శ డిపోగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సీఎం చొరవతో ఇప్పటికే పలు నూతన సర్వీసులను కుప్పం నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలో స్థానిక డిపోకు విద్యుత్ బస్సులను తీసుకువచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కన్నన్, డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, సాంబశివం, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కడా పీడీ

క్రైం కంట్రోల్ ఫోర్స్ సంస్థ ప్రారంభం



ప్రజాశక్తి-పలమనేరు: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ సంస్థను పలమనేరులో శుక్రవారం ప్రముఖ సామాజిక సేవాకర్త మాదేశ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. నూతనంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ అనే సంస్థను ప్రారంభించడం జరిగింది. బాలికలపై జరుగుతున్నటువంటి లైంగిక దాడులను, భార్యాభర్తలపై మధ్య అనవసర మనస్పర్థల వలన జరిగే ఎటువంటి అనర్థాలను, వాహన చోదకులు అజాగ్రత్త వల్ల జరిగేటటువంటి ప్రమాదాలను, ముందు జాగ్రత్తలు లేకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనాలను నడపడం వలన జరిగేటటువంటి అనర్థాలను రూపుమాపడంలో తమ సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని మాదేశ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సీనియర్ హ్యూమన్ రైట్స్ సేవాకర్త డివి ముందత్నం, త్యాగరాజులు, హ్యూమన్ రైట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళలు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



ప్రజాశక్తి-సదుం: 108 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సదుంలో 108 ఉద్యోగులు శుక్రవారం స్థానిక తహశీల్దార్ మారూఫ్ హుస్సేన్‌కు సమ్మె నోటీసును అందజేశారు. అరబిందో నిర్వాహణా సంస్థ, ప్రభుత్వం చొరవ తీసుకొని 108 ఉద్యోగుల సమస్యలను ఈ నెల 25వ తేదీ లోపు పరిష్కరించక పోతే, 25వ తేదీ తరువాత ప్రత్యక్ష సమ్మెకు దిగుతామన్న మెమోరెండం కాపీని తహశీల్దార్‌కు అందజేసినట్లు సదుం 108 పైలట్ బి వెంకటరమణ, ఈఎంటి నరేంద్ర రెడ్డి స్థానిక విలేకరులకు తెలిపారు.

బైరెడ్డిపల్లి: ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సుదీర్ఘకాలంగా వారి సమస్యలు కాకపోవడంతో సమ్మెకు దిగుతున్నట్లు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు.

నగర అభివృద్ధిపై కమిషనర్‌తో చర్చలు



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు స్మార్ట్ సిటీ అండ్ డెవలప్మెంట్ సొసైటీ బృందం శుక్రవారం చిత్తూరు కార్పొరేషన్ కమిషనర్ నరసింహ ప్రసాద్‌ను కలిసి నగర సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా అడవిపల్లి పథకం ద్వారా శాశ్వత తాగు నీరు, కుక్కల బెడద, హై రోడ్డు విస్తరణ, 50 డివిజన్‌లలో అనధికారిక స్పీడ్ బ్రేకర్లు, రోడ్లపైన గుంతలు అన్నిటినీ విన్న కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఆయన పరిధిలోనివి చేస్తూ, పరిధి దాటినవి పై అధికారులకు, పాలకులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ మేనేజర్ నాగేంద్ర, సొసైటీ తరపున తాండవ మూర్తి, శివకుమార్, సత్య, కేశవరెడ్డి, అశోక్ కుమార్, కుమరేషన్, మోతీ, శ్రీనివాస బాబు, వరదరాజులు, రవి తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని ప్రధాన మార్గాల్లో పోలీసులు విస్తృంగా వాహన తనిఖీలు చేపట్టారు. గాండ్ల కండ్రిగ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం గంజాయి, నాటుసారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. విజయపురం, ఏఎస్ఐ గోవిందరాజులు, కానిస్టేబుల్ హరి, మంజు సిబ్బందితో హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

104 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-యాదమరి: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న 104ఫ్యామిలీ డాక్టర్ ఫిజిషియన్ కాన్సెప్ట్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని 70 కొత్తపల్లి గ్రామంలో 104 వైద్య సేవలు నిర్వహించారు.

కుప్పం పరిధిలో ఎర్రచందనం కలకలం!

వదంతులేనన్న అటవీ శాఖ డిఆర్‌వో పుల్లయ్య

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం అటవీ శాఖ పరిధిలో ఎర్రచందనం నిలువ ఉన్నట్టు శుక్రవారం విస్తృత ప్రచారం జరిగింది. ఈ విషయమై స్పందించిన కుప్పం ఇన్‌ఛార్జ్ డిఆర్‌వో పాత్రికేయులకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాడు పీలేరు అటవీ శాఖ అధికారులు కుప్పంలో పర్యటించడం జరిగిందన్నారు. కుప్పం మండలం కంగుంది గ్రామానికి చెందిన గంగాధరం అను వ్యక్తి వద్ద ఎర్రచందనం నిలువ ఉన్నట్టు పీలేరు అటవీశాఖ అధికారులకు సమాచారం అందినట్టు తెలిపారు. వారికి అందిన సమాచారం మేరకు కుప్పం అటవీశాఖ అధికారులు నిందితుని వద్ద తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీలలో నిందితుడు వద్ద అనుమానించదగ్గ విధంగా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు అన్నారు. అంతేకాక గతంలో నిందితుడుపై ఎలాంటి నిందారోపణలు సైతం లేదని, కావున అతని సొంత పూచికత్తుపై విడిచిపెట్టినట్టు తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న డిఆర్‌వో

సఫలీకృతమైన సంతానోత్పత్తి చికిత్స : డాక్టర్ఎన్‌కె సుబ్రహ్మణ్యం



ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: పిఈఎస్ వైద్య కళాశాల, ఆసుపత్రిలోని ప్రసూతి విభాగం వారు చేపట్టిన సంతానోత్పత్తి చికిత్స సఫలీకృతం కావడంపై మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎన్‌కె సుబ్రహ్మణ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆయన శుక్రవారం ఆసుపత్రి పరిధిలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆసుపత్రి పరిధిలో ఐవిఎఫ్ చికిత్సను గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. సంతానం లేని దంపతులకు ఈ చికిత్స ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తాము చేపట్టిన చికిత్సలో భాగంగా ఒక జంట తల్లిదండ్రులు అయ్యారని, ఐవిఎఫ్ చికిత్సలో గర్భం దాల్చిన మహిళలకు తమ ఆసుపత్రిలోనే ఈ నెల ఆరవ తేదీ ప్రసాదం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రసవం అనంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్టు తెలిపారు. పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే అందుబాటులో ఉన్న అధునాతన చికిత్సను కుప్పం లాంటి చిన్న పట్టణంలో ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఘన త పిఈఎస్ యాజమాన్యానికే దక్కుతుంద న్నారు. ఈ చికిత్సను ఆసుపత్రి యాజమాన్యం పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా తక్కువ ఖర్చుతో అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

అక్రమ క్వారీ ఆపాలని వినతి



ప్రజాశక్తి-విజయపురం(నగరి): తమ గ్రామ పరిధిలోని అక్రమ క్వారీని ఆపాలని నగరి పట్టణ కీళపట్టు గ్రామ ప్రజలు శుక్రవారం చిత్తూరులో జాయింట్ కలెక్టర్ విద్యాధరికు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వారిలో పెట్టే బాంబులు వల్ల వాయువు కాలుష్యం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక ప్రజలు, మూగజీవులు వివిధ వ్యాధులకు గురవుతున్నాయని తెలిపారు. గర్భవతులు, పిల్లలు తీవ్ర భయందోళనకు గురవుతున్నారని వివరించారు. సుమారు 8 గ్రామంలో వ్యవసాయ భూములు క్వారీ నుంచి వచ్చే మట్టి, ధూళితో నిండిపోయిందన్నారు. ఇప్పటికైన అక్రమ క్వారీ లైసెన్స్‌ను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

రాష్ట్ర పండుగగా కనకదాసు జయంతి

కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్



మాట్లాడుతున్న కురుబ కార్పొరేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి-కుప్పం టౌన్: టీడీపీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని కురుబ కుల కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ముందుగా తనను గుర్తించి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కురుబ కులస్తుల ఆరాధ్య దైవం అయిన కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ఏపీ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 18వ తేదీన జరగబోవు కనకదాసు జయంతిని కుప్పం పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా బైరెడ్డిపల్లి తహశీల్దార్‌కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు భువనేశ్వరి మాట్లాడుతూ బెల్లంమడుగు గ్రామంలో కాలనీ ఇండ్లపై ఉన్న 11కేవి విద్యుత్ తీగలు మార్చాలని, డ్రైనేజీ కలువలు శుభ్రం చేయించాలని, శ్మశాన స్థలం కేటాయించాలని విన్నవించారు. కేవీపీఎస్ నాయకులు ఈశ్వర్, సీపీఎం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


సామాజిక సేవకు గుర్తింపుగా డాక్టరేట్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మనం ఫౌండేషన్ సంస్థ సామాజిక సేవకు గుర్తింపుగా మండలంలోని నెలవాయి గ్రామానికి చెందిన శ్రీధర్‌కు హైదరాబాదులో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. సామాజిక సేవ దృక్పథంతో పేద పిల్లలు విద్యాభివృద్ధికి, ఆర్థికంగా వెనకబడిన చేనేత వృత్తులపై శిక్షణ వంటి కార్యక్రమం నిర్వహించి ప్రజల జీవనశైలిలో మార్పు తీసుకువచ్చినందుకు మనం ఫౌండేషన్ సంస్థ గుర్తించి హైదరాబాదులో డాక్టర్ ప్రదానం చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఇదే ప్రోత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం డాక్టరేట్ సాధించిన శ్రీధర్‌ను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాలతో సన్మానించారు.



'స్మార్ట్ గ్రామాలే లక్ష్యం'

ప్రజాశక్తి-విజయపురం: శాస్త్ర సాంకేతిక ఫలాలను అందిపుచ్చుకుంటూ పేదరికం లేని, అసమానతలు లేని, ఆరోగ్యమైన, ఆనందదాయక మైన గ్రామాలను నిర్మించుకోవడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని ఈవోపీఆర్‌డీ రాజేంద్రన్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో రమణప్రకాష్ అధ్యక్షతన ఎంపీటీసీ, సర్పంచ్, సంఘమిత్ర, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బందులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవోటీ సురేంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే 15ఆర్థిక నిధులతో గ్రామాన్ని స్మార్ట్‌గా తీర్చిదిద్దుకోవాలన్నారు. అందరికి మరుగుదొడ్డి, రక్షిత తాగునీరు, నిరంతర విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి కుంటుంబానికి జీవనోపాది కల్పించి, ప్రతి ఒక్కరికి విద్యను అందించాలన్నారు.



ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందర ఊరు గ్రామంలోని అడ్డగుట్ట వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.40లక్షల విరాళాన్ని చిత్తూరు మాజీ ఎంపీ ఆదికేశవ నాయుడు కుమార్తె తేజేశ్వరి ప్రకటించినట్లు ఆలయ ధర్మకర్త మురగయ్య తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం భారీ ఎత్తున విరాళాన్ని ప్రకటించిన ఆది కేశవ నాయుడు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల అభీష్టానం మేరకు గర్భగుడిని ఆధునీకరించనున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

30 నాటికి జిల్లాలో ఇసుక డీసిల్టేషన్ పాయింట్లు

- 19 నుండి ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం- క్యాంపెయిన్‌లో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఈ నెల నవంబర్ 30 నాటికి జిల్లాలో 3 ఉచిత ఇసుక డీసిల్టేషన్ పాయింట్లు అందుబాటులోకి రానున్నాయని, ఈ నెల 19 నుండి ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ క్యాంపెయిన్ నిర్వహణ ద్వారా ప్రజల్లో మరుగు దొడ్ల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా పెండింగ్ ఇసుక రీచ్‌లు, డీ సిల్టేషన్ పాయింట్ల అందుబాటుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి గనులు, భూ గర్భ శాఖ ముఖేష్ కుమార్ మీనా, కమిషనర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి విజయవాడ నుండి సమీక్షించారు. తిరుపతి కలెక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ వెంకటేశ్వం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గనుల శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు పక్కాగా అమలు కావాలని, ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుక ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలోని మూడు డీసిల్టేషన్ పాయింట్లలో పాలచ్చూరు అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్, పుల్లూరు గ్రామం, పెళ్లకూరు మండలం, స్వర్ణముఖి బ్యారేజి, గూడలి గ్రామం, కోట మండలం వెరసి 1.37 లక్షల టన్నుల ఇసుక లభ్యం వుందని తెలిపారు. ఈ నెల 30 నాటికి ఈ ఇసుక డీసిల్టేషన్ పాయింట్లు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ పంచాయతీ రాజ్ శశి భూషణ్ కలెక్టర్లతో మాట్లాడుతూ ఈ నెల 19 నవంబరున ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం (వరల్డ్ టాయిలెట్ డే) పురస్కరించుకుని 'హమారా సౌచాలయ.. హమారా సమ్మాన్ క్యాంపెయిన్ ప్రారంభించి డిసెంబర్ 10 వరకు వివిధ కార్యక్రమాల నిర్వహించాలని తెలిపారు. డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం నాటికి ఈ క్యాంపెయిన్ పూర్తి అవుతుందని, ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రజల్లో మరుగుదొడ్ల సౌకర్యం వినియోగించుకోవడం పై, స్వచ్ఛత, పరిశుభ్రత పై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గనులు , భూగర్భ శాఖ అధికారి బాలాజీ నాయక్, జిల్లా పంచాయితీ అధికారిణి సుశీల దేవి, ఎస్ఈ ఆర్ డబ్ల్యూఎస్ విజయ కుమార్ పాల్గొన్నారు.

శ్రీసిటీలో నూతన పరిశ్రమ 'నిడెక్ ఇండియా' ఉత్పత్తులు ప్రారంభం

ప్రజాశక్తి - సత్యవేడు: ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసే జపాన్ కు చెందిన ప్రముఖ నిడెక్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ నిడెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీసిటీలో తన నూతన పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించింది. భారతదేశ ఎయిర్ కండీషనర్ (ఏసీ) తయారీ రంగంలో ఇదో ప్రధాన మైలురాయి కాగా, పరిశ్రమ ఆవరణలో లాంఛనంగా నిర్వహించిన కార్యక్రమానికి చెన్నైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ టకాహషి మునియోతో, నిడెక్ చైర్మన్ హిరోషి కోబె, నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా, కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీసిటీ డొమెస్టిక్ టారిఫ్ జోన్ లో ఏర్పాటైన ఈ ప్లాంట్ లో 2025 జనవరి నుంచి పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభం కానుంది. సుమారు రూ. 50 కోట్లు పెట్టుబడితో 6 మిలియన్ మోటార్‌ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ లో 200 మందికి ఉద్యోగాలు దక్కాయి. డైకిన్, వోల్టాస్, అంబర్, హావెల్స్‌తో సహా ప్రధాన ఏసీ పరిశ్రమలకు కంపెనీ ఉత్పత్తులను సరఫరా చేయనుందంటూ నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా తెలిపారు. తమ కొత్త ప్లాంట్ కోసం శ్రీసిటీని ఎంచుకున్నందుకు నిడెక్ ఇండియాను టకాహషి మునియోతో అభినందించారు. భారతదేశపు ప్రధాన వ్యాపార కేంద్రాలలో ఒకటిగా, ముఖ్యంగా జపాన్ పెట్టుబడులకు అనువైన సురక్షిత ప్రాంతంగా ఆయన శ్రీసిటీని ప్రశంసించారు.

ఏపీ ప్రభుత్వ సహకారం, దార్శనికతకు అద్భుతం

నిడెక్ చైర్మన్ హిరోషి కోబె మాట్లాడుతూ గృహ ఉపకరణాలు, ఆటోమొబైల్స్ కోసం మోటార్ల తయారీతో వ్యాపారం ప్రారంభించి, ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొని క్రమంగా వ్యాపారాన్ని విస్తరించామని తెలిపారు. శ్రీసిటీ పరిశ్రమ ద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు తమను జపాన్ లో కలసి, రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది ఇన్నాళ్లకు ఫలించి ప్లాంట్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు. భారతదేశంలో నిడెక్ విస్తరణ భవిష్యత్ ప్రణాళికల గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. భారతదేశంలో నిడెక్ విస్తరణ ప్రణాళిక వెనుక రాష్ట్ర పెట్టుబడి అనుకూల విధానాలు, మౌలిక సదుపాయాల వృద్ధి కీలకమైనవిగా పేర్కొంటూ, నిరంతర సహాయ



సహకారాలు అందిస్తున్న ఏపీ ప్రభుత్వం, కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. దేశంలోని అగ్ర వ్యాపార గమ్యస్థానాలలో ఒకటిగా ఎదిగిన శ్రీసిటీలో అనేక ప్రముఖ సంస్థలు, ఇతర అనుబంధ పరిశ్రమల స్థాపనతో మంచి వ్యాపార అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రత్యేకించి ఎయిర్ కండీషనర్ల తయారీ కేంద్రంగా శ్రీసిటీ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ఏపీ ప్రభుత్వ నూతన స్నేహపూర్వక పారిశ్రామిక విధానం పెట్టుబడిదారులకు విశేష ప్రయోజనాలను చేకూరుస్తాయన్నారు.

ఏసీల తయారీ రంగంలో శ్రీసిటీ మరింత బలోపేతం

నిడెక్ పరిశ్రమ రాక ఇక్కడ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రస్తుతం ఎయిర్ కండిషనింగ్ తయారీ కేంద్రంగా మారడంతో పాటు వివిధ తయారీ రంగాలకు చెందిన 220 ప్రముఖ సంస్థలకు నిలయంగా నిలిచిందన్నారు. అగ్రశ్రేణి ఏసీ సంస్థలు మరియు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో త్వరలో దేశంలోని ఏసీల ఉత్పత్తిలో సగానికి పైగా శ్రీసిటీలో తయారవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపార పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడంలో శ్రీసిటీ పాత్రను ప్రస్తావిస్తూ, దీని వలన లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గడం, ఆవిష్కరణలకు ప్రోత్సాహం రూపంలో ఇక్కడ కంపెనీలు మరింత ప్రయోజనం పొందుతాయని చెప్పారు.

పోరాట గిరిజన నేతను స్మరించుకోవడం బాధ్యత: డిఆర్ఓ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : భారతదేశంలో బ్రిటిష్ వాళ్ల వలస వాద వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండాని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతీయ గౌరవ్ దివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2024) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తి ల తో కలసి ముఖ్య అతిథిగా డి ఆర్ ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వాళ్ల వలస వాద వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా గిరిజన తెగకు చెందిన టువంటి యువకుడు తనకు ఉన్న జ్ఞానంతో బ్రిటిష్ వాళ్ళ ను ఎదిరించిన నాయుకుడు భగవాన్ బిర్సా ముండా ను స్ఫూర్తిగా తీసుకోవాలని గిరిజన నాయకులకు బాలికలకు చూచించారు. ప్రస్తుత సమయం లో పుస్తకాలకు సంబంధించిన విజ్ఞానం కొరవడుతుందని, పిల్లలు ఎక్కువ సెల్ ఫోన్ వాడకం పై శ్రద్ధపెట్టుతున్నారని, స్వాతంత్ర సమరయోధుల వారి జీవిత చరిత్రను నేటి విద్యార్థులు చదివి చైతన్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ కార్యాలయ సిబ్బంది మురళి, ముత్తు,పూర్ణిమ, బాను, ప్రిన్సిపాల్ రేఖ, గిరిజన



నాయకులు దేవరాజులు,సుబ్బరాజు,రాము, యన్ జి ఓ లు,ధనశేఖర్, రంగాచారి పాల్గొన్నారు.



చిత్తూరు అర్బన్:ముండా తెగకు చెందిన వీర స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా అని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి బి.ప్రదీప్ కుమార్ అన్నారు. చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మిట్టూరు లోని శ్రీ విజయం కళాశాల సమావేశ మందిరంలో జన జాతీయ గౌరవ దివాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వపు పోటీల్లో ప్రథమ స్థానంలో ఏ.జోషిక నిలిచింది.ఈమెకు రూ.500. నగదు, ప్రశంసా పత్రం అందజేశారు.ద్వితీయ బహుమతి గా రూ.400 నగదు, ప్రశంసా పత్రం సకినా జెహ్రా కు అందించారు.బి.గ్రీష్మా కు రూ.300, ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రాంతీయ గణాంకాధికారి ఎం.సి.బాబురెడ్డి,సిబ్బంది ఎస్.రాజకుమారి, యూత్ లీడర్ జానకిరామ్,ఎన్.వై.వి హరీష్,100 మందికి పైగా యువతీయువకులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎంపిడివో ఇందిరమ్మ

గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యం: ఎంపిపి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ నేపథ్యంలోనే ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సనల్ కిషోర్, వెన్నెల, మనోజ్ లు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాభిషేకం

ప్రజాశక్తి- తిరుపతి: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 2 గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపి, 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపట్టారు. తర్వాత సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన, శుద్ధి అనంతరం రాత్రి 7.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

- 2వేల లీటర్లు ధ్వంసం- అనుమానితులపై కేసు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలోని పొదలపల్లి గ్రామంలో కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్సైలు, 30 మంది సిబ్బందితో శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు రెండువేల లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం చేశారు. చేసి 30 లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నట్టు కార్వేటినగరం సీఐ తెలిపారు. పొదలపల్లి లో సారా విచ్చలవిడిగా దొరుకుతున్న సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం స్పెషల్ పార్టీ తో గ్రామం పై ఏకకాలంలో 35 మంది సిబ్బందితో దాడి నిర్వహించారు . పొలాల నుంచి వరిగడ్డి మధ్య సారా సేకరించి ధ్వంసం చేస్తూ ఊట డ్రమ్ములు లను సారాను ధ్వంసం చేసి కేసు నమోదు చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారించి వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుమన్ , కార్వేటినగరం ఎస్ఐ రాజ్ కుమార్ ,వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ సుమారు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గ్రామపంచాయతీల్లో గ్రామసభలు అభివృద్ధి పనులుకి ముందుస్తు ప్రణాళికలు తయారు చేసుకోవచ్చని ఎంపీపీ అనిత, ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి అన్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీవో లీడర్లు, డిజిటల్ అసిస్టెంట్లుకు శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 ఆన్‌లైను విధానం వచ్చిన తరువాత అనేక మార్పులతో ప్రస్తుతం గ్రామాలకు సంబంధించిన నిధులు ఎంత వస్తున్నాయి, దేనికి ఖర్చు పెడుతున్నారని, ఎంత నిల్వ ఉంది ఇలా ప్రతి విషయాన్ని సామాన్య పౌరుడు దగ్గర నుంచి మన రాష్ట్ర పాలకుల వరకు ఎవరైనా ఎప్పుడైనా చూసుకునే సౌకర్యాన్ని కల్పించారన్నారు.

'టిడిపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి '

ప్రజాశక్తి - రామకుప్పం: టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర నేత మునస్వామి కోరారు. శుక్రవారం మండలంలోని బల్ల పంచాయతీలో టిడిపి సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వంతో పార్టీ గుర్తింపుతో పాటు ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. పార్టీ పటిష్టతకు యువత ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేత గిరిదాస్, నాగభూషణం, మనోహర్, బద్రి, ఎర్రప్ప పాల్గొన్నారు.